సన్న వడ్లకు బోనస్ చెల్లిస్తాం

లబ్ధిదారులతో ఎమ్మెల్యే విజయరమణారావు

● ఎమ్మెల్యే విజయరమణారావు

జూలపల్లి, అక్టోబర్ 22 : రైతులు పండించిన సన్నరకం వడ్లకు ఎకరాకు రూ. 500 లు బోనస్‌గా చెల్లిస్తామని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు స్పష్టం చేశారు. మంగళవారం జూల పల్లి మండల ప్రజా పరిషత్ కార్యాల యంలో 60 మంది లబ్ధిదారులకు రూ. కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. దశల వారీగా పెద్దపల్లి నియోజక వర్గం పరిధిలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని వెల్లడించారు. కార్య క్రమంలో తహసీల్దార్ స్వర్ణ, జూలపల్లి ఏఎంసీ చైర్మన్ గండు సంజీవ్, ధూళికట్ట సింగిల్ విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపా ల్‌రావు, ఎంపీవో అనిల్‌రెడ్డి, జూలపల్లి మాజీ జడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్, ఎంపీవో అనిల్‌రెడ్డి, ఆర్ఐ సందీప్‌రెడ్డి, మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

రోడ్ల అభివృద్ధికి ప్రాధాన్యం

ఓదెల, అక్టోబర్ 22: రవాణా వ్యవస్థ సరిగా ఉంటే అభివృద్ధితో పాటు ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని ఎమ్మెల్యే విజయ రమణారావు పేర్కొన్నారు. ఓదెలలోని ప్రధాన రహదారిని వెడల్పు చేయడానికి అధికారులు, గ్రామస్తులతో కలిసి మంగళ వారం సమీక్ష జరిపారు. ఇక్కడి ప్రజల అభిప్రాయం మేరకు 36 ఫీట్ల వెడల్పు నకు నిర్ణయం తీసుకున్నారు. అందుకు అనుగుణంగా సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. హరిపురం–కనగర్తి రోడ్డు నిర్మా ణానికి నిధులు మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ కనగర్తిలో ఎమ్మెల్యే విజయరమణారావు చిత్రపటానికి కాంగ్రె స్ నాయకులు పాలాభిషేకం చేశారు. ర్యాలీ తీశారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మూల ప్రేంసాగర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఆళ్ల సుమన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, మాజీ ఎంపీటీసీలు బోడ కుంట చినస్వామి, బోడకుంట శంకర్, నాయకులు చీకట్ల మొండయ్య, వంగ రాయమల్లు, పచ్చిమట్ల శ్రీనివాస్, తీర్థాల వీరన్న, రాములు, గోపతి సదానందం, గుండేటి మధు, గోపు నారాయణరెడ్డి, పడాల రాజు, రెడ్డి రజనీకాంత్, చింతం స్వామి, బండారి కుమార్, చింతిరెడ్డి విజ యేందర్‌రెడ్డి, గుండేటి మధు, చొప్పరి రాజయ్య, ఉడిగె సదయ్య, బైరి రవిగౌడ్, గుండేటి ఐలయ్య, మచ్చ నర్సింగం, అంబాల కొమురయ్య, కొల్లూరి చందు, కందుల సదాశివ్, దొడ్డె శంకర్, ఎండీ రఫీ, కసిరెడ్డి మహేందర్‌రెడ్డి, జాగిరి అంజి పాల్గొన్నారు.

చందర్..బాగున్నావా? అన్నా..మీరూ బాగున్నారా..?

జూలపల్లి, అక్టోబర్ 22 : జూలపల్లి లోని ఎంపీపీ కార్యాలయం వద్ద మంగళ వారం ఆసక్తికరమైన పరిణామం చోటుచే సుకున్నది. ఒకరూ కాంగ్రెస్‌కు చెందిన పెద్దపల్లి ఎమ్మెల్యే, మరొకరు బీఆర్ఎస్‌కు చెందిన రామగుండం మాజీ ఎమ్మెల్యే. వీరిద్దరి పార్టీలు వేరైనా ఒకరికొకరూ నవ్వుతూ పలకరించుకుని సంబురప డ్డారు. కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేయడానికి ఎమ్మెల్యే విజయరమణా రావు రాగా, అదే సమయంలో మండల రెవెన్యూ కార్యాలయానికి వ్యక్తిగత పను లపై మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ వచ్చారు. ఆ పాత మిత్రులు ఇద్దరూ ఉమ్మడి జూలపల్లి మండల వాసులే. ఈ క్రమంలో వీరిద్దరూ అనుకోకుండా ఒక చోట కలుసుకుకున్నారు. ఇరువురు రాజ కీయ వైరుధ్యం పక్కనబెట్టి ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు. ఇరువురు పర స్పరం యోగక్షేమాలు అడిగి తెలుసుకొని ముచ్చటించారు. ఆనాటి జ్ఞాపకాలను నెమరువేసుకోవడంపై బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల కార్యకర్తలు, నాయకులు ఆసక్తి చూపారు.

కుమ్రం భీం జయంతి

పెద్దపల్లి రూరల్, అక్టోబర్ 22: పెద్ద బొంకూర్‌లో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్య క్షుడు మిట్టపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కుమ్రం భీం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. భీం చిత్రపటా నికి పూల మాలలు వేసి నివాళులర్పిం చారు. కార్యక్రమంలో నాయకులు తగరం మల్లయ్య, నారాయణ, తిరుపతి గౌడ్, అవునూరి రాజయ్య, న్యాతరి మధు నయ్య, తోటపల్లి రాజేశం, సదానందం, శ్రీనివాస్, సాయి, శ్రీధర్, శ్రావణ్, సాకేత్, శ్రీనివాస్ పాల్గొన్నారు

పూర్వ ప్రాథమిక విద్య బలోపేతానికి చర్యలు

కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి, అక్టోబర్22: జిల్లాలోని అంగన్‌వాడీ అందించే పూర్వ ప్రాథమిక విద్యను బలోపేతం చేసే దిశగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలె క్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. పూర్వ ప్రాథమిక విద్యపై మంగళవారం కలెక్టరేట్‌లో అజీమ్ ప్రేమ్ జీ సంస్థ ప్రతినిధులు, రాష్ట్రస్థాయి బృంద సభ్యులు, సంబం ధిత అధికారులతో కలెక్టర్ సమావేశమయ్యారు. పూర్వ ప్రాథమిక విద్యను అంగన్‌వాడీ కేంద్రాల్లో బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలను అజీమ్ ప్రేమ్ జీ సంస్థ సభ్యుడు శ్రీనివాసరావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జూన్ నుంచి అక్టోబర్ వరకు సంగారెడ్డి జిల్లాలో అజీమ్ ప్రేమ్ జీ సంస్థ సహకారంతో అంగన్‌వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్య పకడ్బందీగా అమలు చేసి నట్లు కలెక్టర్ తెలిపారు. మూడేళ్ల నుంచి ఆరేండ్లలోపు పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్య బోధనకు వీలుగా తీసుకోవాల్సిన చర్యలు, పాటించాల్సిన పద్ధతులు, తదితర అంశాలపై అజీమ్ ప్రేమ్ జీ సంస్థ ఆధ్వ ర్యంలో 28 సూపర్ వైజర్లకు, 28 యాక్టివ్ టీచర్లకు వచ్చే నెల ప్రత్యేక శిక్షణ అందించనున్నట్లు వెల్లడిం చారు. సమావేశంలో రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రతినిధులు రాహుల్, అజీమ్ ప్రేమ్ జీ సంస్థ సభ్యుడు శ్రీనివాసరావు, జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్ రావు, అధికారులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుకు పటిష్ట కార్యాచరణ...

జిల్లాలో ధాన్యం కొనుగోలుకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశిం చారు. వానకాలం సీజన్ ధాన్యం కొనుగోలు ఏర్పాట్లు పై కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్‌తో కలసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో 300కు పైగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు

మాట్లాడుతున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదే శించారు. కొనుగోలు కేంద్రాల్లో అవసరమయ్యే అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. సమావే శంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ డీఎం ఎం శ్రీకాంత్, డీఎంవో పీ ప్రవీణ్‌రెడ్డి, డీసీవో శ్రీమాల, డీఆర్డీవో రవీందర్, అధికారులు పాల్గొన్నారు.

నవంబర్ 15 నుంచి జాతీయ రహదారి నిర్మాణ పనులు ప్రారంభం

మంచిర్యాల –పెద్దపల్లి –వరంగల్ –ఖమ్మం జిల్లా లను కలిపే నాలుగు వరుసల గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు పెద్దపల్లి జిల్లాలో నవంబర్ 15 నుంచి ప్రారంభమవు తాయని కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. జాతీయ రహదారి 136జీ నిర్మాణంలో పెండింగ్ భూసేకరణ ప్రక్రియపై సంబంధిత కలెక్టర్లతో రాష్ట్ర రోడ్లు, భవ నాల శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి కార్యాలయం నుంచి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిం చారు. పెద్దపల్లి జిల్లాలో రైతుల అర్బిట్రేషన్ ప్రక్రియ ద్వారా భూ సేకరణ ప్రక్రియ పూర్తి చేస్తున్నామని కలె క్టర్ తెలిపారు. ఇప్పటి వరకు పూర్తి చేసిన భూము లను జాతీయ రహదారుల అథారిటీకి అప్పగించా మని, జిల్లాలో వచ్చే నెల 15 నుంచి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. వీసీలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జడ్పీ నిధులు వినియోగించుకోవాలి

జిల్లా పరిషత్ నిధులను పూర్తి స్థాయిలో వినియో గించుకోవాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లా పరిషత్ గ్రాంట్స్‌పై కలెక్టరేట్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణ శ్రీతో కలిసి కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీ క్షించారు. జిల్లా పరిషత్ గ్రాంట్స్‌లో మంజూరై పెండింగ్ ఉన్న అభివృద్ధి పనులు, ఇంకా ప్రారంభం కానీ పనులను వెంటనే ప్రారంభించి డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో మిషన్ భగీరథ (ఇంట్రా) ఈఈ గంగాధర శ్రీనివాస్, జడ్పీ సీఈవో నరేందర్, పీఆర్ ఈఈ గిరీష్ బాబు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, అధికా రులు పాల్గొన్నారు.

మల్కాపూర్‌లో యానిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రం

రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో మల్కా పూర్ దగ్గర యానిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రం ఏర్పాటు చేశామని కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన యానిమల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందులో ఆప రేషన్ థియేటర్, 50 కుక్కలను ఉంచడానికి అవసర మైన బోన్లు ఏర్పాటు చేశామని వివరించారు. యాని మల్ బర్త్ కంట్రోల్ రూల్స్ 2023 ప్రకారం కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయనున్నట్లు తెలి పారు. కనీసం 3500–4000 వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు పూర్తి అయ్యేవరకు ఈ కార్యక్రమం 3 –4 నెలల వరకు నిర్వహించను న్నట్లు వివరించారు.

ఈదురు గాలులతో భారీ వర్షం

ముత్తారం, అక్టోబర్ 22 : ఈదురుగాలులతో సోమవారం రాత్రి కురిసిన వర్షా లతో వరి పంటలకు తీరని నష్టాన్ని మిగిల్చింది. పంట చేతికి వచ్చే సమయంలో వర్షం కురుస్తుండటంతో వరి పంట నేల పాలైంది. ఓడేడు, అడవిశ్రీరాంపూర్, ముత్తారం, ఖమ్మంపల్లి, పారుపల్లి, లక్కారం తదితర గ్రామాలలో కురిసిన భారీ వర్షానికి వరి పంట మొత్తం నేల వాలిపోయింది. ఓడేడ్ గ్రామంలో తీగల రాజశ్వర్ రావుకు చెంది న ఐదెకరాలు కోతకు వచ్చిన పొలం మొత్తం నేల వాలడంతో తీవ్ర నష్టం జరిగిందని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. అంతేకాకుండా పత్తి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని వర్షాలు తమ పాలిట శాపంగా మారాయని రైతులు వాపోతున్నారు. నష్టం వాటిల్లిన రైతులను ప్రభుత్వం పరంగా ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

రహదారిపై విరిగిపడిన చెట్టు తొలగింపు

మండలంలోని మల్లన్న దేవాల యం నుంచి పారుపల్లికి వెళ్లే ప్రధాన రహదారిపై సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి రోడ్డుపై చెట్టు విరిగి పడింది. అయితే ఇక్కడి విషయాన్ని నూతనంగా వీధుల్లో చేరిన గ్రామపంచాయతీ కార్యదర్శి రవీందర్ దృష్టికి గ్రామస్తులు తీసుకు వెళ్లడంతో వెంటనే స్పందించిన కార్యదర్శి రవీందర్ మంగళవారం ఉదయమే రోడ్డుకు అడ్డంగా పడి ఉన్న చెట్టును ట్రాక్టర్ సహాయంతో తొలగించారు. రహదారిపై పడి ఉన్న చెట్టును తొలగించడంతో వాహన రాకపోకలకు అంతరాయం కలగకుండా, ఎవరికీ ప్రమాదం జరగకుండా నివారించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యదర్శి రవీందర్ ను గ్రామస్తులు అభినందించారు.

కలెక్టర్ ఆదేశాలతో విద్యుత్తు స్తంభాలు ఏర్పాటు

దర్యాపూర్‌లోని ఎస్సీ కాలనీలో రోడ్డుకి మధ్యలో ప్రమాదకరంగా మారిన విద్యుత్తు స్తంభం స్థానంలో నూతన విద్యుత్తు స్తంభాలను ఏర్పాటు చేయాలని ఇటీవల జిల్లా కలెక్టర్ గ్రామంలో పర్యటించినప్పుడు గ్రామస్తులు వినతిపత్రాన్ని అందించారు. కలెక్టర్ కోయ శ్రీహర్ష విద్యుత్తు అధికారులకు ఆదేశాలు జారీ చేయగా విద్యుత్ స్తంభాలను తొలగించి వాటి స్థానంలో 8 నూతన స్తంభాలను మంగళవారం ఏర్పాటు చేశారు. సకాలంలో స్పందించి సమస్యను పరిష్కరించినందుకు కలెక్టర్ కోయ శ్రీహర్షకు, ఎంపీడీవో, విద్యుత్తు ఏఈ లకు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

రాత్రంతా ఈత వనంలోనే..

● ఈత చెట్టుపై నుండి పడి గీత కార్మికుడికి గాయాలు

కమాన్‌పూర్, అక్టోబర్ 22: పెంచికల్ పేట్‌కకు చెందిన గీత కార్మికుడు ఏగోలపు నర్సయ్య గౌడ్ ఈత చెట్టు పై నుండి కింద పడి తీవ్రంగా గాయాల బారిన పడ్డాడు. పెంచికల్‌పేట గ్రామ శివారు లోని ఈత వనంలోకి సోమవారం సాయంత్రం కల్లు గీయడానికి వెళ్లిన ఏగోలపు నర్సయ్య గౌడ్ ఈత చెట్టుకు వేసిన నిచ్చెన పై నుంచి కిందకు దిగుతుండగా కాలు అదుపు తప్పి జారీ కింద పడ్డా డు. మంగళవారం ఉదయం అరుపు లు వినించడంతో వనంలోకి వెళ్లి చూడగా నర్సయ్య గాయాలతో కిందపడి ఉన్నాడు. వెంటనే అంబులెన్స్‌లో గోదావరిఖని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. దాదాపు 12 గంటల పాటు నర్సయ్య ఈత వనంలోనే బిక్కుబిక్కు మంటూ గాయాలతో అలమటించాడు. బాధితుడికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని, గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు బైరి అంజయ్య గౌడ్, గౌడ కులస్తులు కోరారు.

గీత కార్మికుడికి పరామర్శ

ఇటీవల ప్రమాదానికి గురై పెద్దపల్లి ప్రభుత్వ దవాఖానలో చికిత్స పొందుతున్న గీత కార్మికుడు గర్రెపల్లి వెంకటేశ్‌ను మాజీ ఎంపీపీ, ఆలిండియా గౌడ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్యాల రాంచంద్రగౌడ్, జిల్లా అధ్యక్షుడు భూషణవేణి రమేష్ గౌడ్‌లు మంగళవారం పరామర్శించారు. అతని ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. వెంకటేష్ గౌడ్‌కు ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందించాలని కోరారు.

మహనీయులకు నివాళి

మంథని, అక్టోబర్ 22: బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంథనిలో మహనీయుల జయంతి, వర్ధంతి నిర్వహించారు. రాజగృహలో కుమ్రం భీం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మంథని మాజీ ఎమ్మెల్సీ గీట్ల జనార్దన్ రెడ్డి వర్ధంతి సందర్భంగా స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో గీట్ల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మంథని మొదటి ఎమ్మెల్యే జీ శ్రీరాములు వర్ధంతి సందర్భంగా స్థానిక పోస్టాఫీస్ ఎదురుగా ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు ఏగోల పు శంకర్ గౌడ్, తగరం శంకర్‌లాల్, ఆరెపల్లి కుమార్, కనవేన శ్రీనివాస్, పెగడ శ్రీనివాస్, మిర్యాల ప్రసాద్‌రావు, గొబ్బూరి వంశీ, కాయితి సమ్మయ్య, ప్రకాశ్‌రెడ్డి, రాములు, ఆకుల రాజ బాపు, ఓదెలు, లక్ష్మణ్, ఇర్ఫాన్, మల్లయ్య, లక్ష్మణ్ పాల్గొన్నారు.

చికిత్సపొందుతూ వ్యక్తి మృతి...

పెద్దపల్లి రూరల్, అక్టోబర్ 22: గౌరెడ్డిపేటకు చెందిన తండ్రీకొ డుకులు మేకల మధునయ్య(58), మహేశ్ బైక్‌పై వస్తుండగా తిరుగు ప్రయాణంలో సోమవారం రాత్రి సుల్తానాబాద్ మండలం భూపతిపూర్ వద్ద వెనుకనుంచి వచ్చిన లారీ ఢీకొంది. మధునయ్య తీవ్రగాయాల పాలైన విషయం విదితమే. ప్రమాదం రాత్రి పూట జరగడం, ఆసమయంలో వాహనాలు ఎవరూ ఆపకుండా వెళ్లడం తో తీవ్రంగా మధునయ్యకు తీవ్ర రక్తస్రావమైంది. 108 లో కరీం నగర్ దవాఖానకు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మధు నయ్య చనిపోయాడు. కొడుకు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు.

గ్రామీణ ప్రజలకు సౌకర్యాలు కల్పించాలి

ఓదెల, అక్టోబర్ 22: గ్రామాల్లో ప్రజాప్రతినిధులు లేని కార ణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని డీపీవో వీరబుచ్చయ్య కోరారు. ఓదెల మండల పరి షత్ కార్యాలయంలో మంగళవారం కార్యదర్శులు, ఈ పంచా యతీ కంప్యూటర్ ఆపరేటర్లు, వివిధ గ్రామాల కారోబార్‌లు, మంచినీటి సహాయకులతో సమావేశమయ్యారు. తాగునీరు, పారి శుద్ధం తదితర అంశాలపై చర్చించారు. ఇందులో ఎంపీడీవో తిరు పతి, ఎంపీవో షబ్బీర్ పాషా పాల్గొన్నారు.

నేత్రదానం

ఓదెల, అక్టోబర్ 22: ఓదెలకు చెందిన మేర్గు శంకరయ్య(63) మంగళవారం మృతి చెందగా, అతని కళ్లను సదాశయ ఫౌండేషన్ ద్వారా దానం చేశారు. శంకరయ్య ప్రైవేట్ ఎల్రక్టిషన్‌గా పని చేస్తుం డే వారు. మంగళవారం తెల్లవారుజామున గుండెపోటుతో మంచి ర్యాల జిల్లా రామకృష్ణాపూర్‌లో చనిపోయాడు. అతని కళ్లను సదా శయ ఫౌండేషన్ విజ్ఞప్తి మేరకు దానం చేశారు. ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి భీష్మాచారి ఆ కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

బీటీ రోడ్డు వేయాలి

ఎలిగేడు అక్టోబర్ 22 : బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దాసరి మనోహర్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న మండలంలోని లాలపల్లి నుంచి చీమలపేట వరకుఉన్న రోడ్డును బీటీగా మార్చేందుకు అనుమ తులు మంజూరు చేయించారని బీఆర్ఎస్ నాయకులు బద్దం తిరు పతి, రెడ్డి బాసంపెల్లి రాజేశం తెలిపారు. ఇప్పటి వరకు పనులు చేప ట్టలేదని, రోడ్డు నిర్మాణం పూర్తి చేయించాలని కోరారు.

కళాకారులుగా రాణించడం అభినందనీయం

గోదావరిఖని, అక్టోబర్ 22: కార్మికులు కళాకారులుగా రాణిం చడం అభినందనీయమని ఆర్జీ–1 జీఎం లలిత్‌కుమార్ అన్నారు. సింగరేణి కార్మికుడు, లఘుచిత్రాల దర్శకుడు మహేశ్ గొట్టే నిర్మించబోయే నగరం షార్ట్‌ఫిలిం పోస్టను బుధవారం జీఎం జీఎం కార్యాలయంలో ఆవిష్కరించి మాట్లాడారు. షార్ట్‌ఫిలిం నటులు అంగడి రమేశ్, రాజాబు, సంపత్, శంకర్, తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయుల నిరసన

ధర్మారం,అక్టోబర్ 22: హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు మంగళవారం నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టీయూపీఎస్) ఆధ్వర్యంలో ఉపా ధ్యాయులు మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బాధ్యులు వనపర్తి అంజయ్య, వ్యాళ్ల రాజేందర్ రెడ్డి, నూతి మల్లయ్య, గడ్డం దశరథ రెడ్డి, వెంక టేశ్వర్లు , పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గంజాయి రహిత సమాజాన్ని నిర్మిద్దాం

సుల్తానాబాద్, అక్టోబర్ 22 : గంజాయి రహిత సమాజ నిర్మా ణంలో విద్యార్థుల భాగస్వామ్యం అవసరమని యాంటీ నార్కో బ్యూరో డీఎస్పీ ఉపేందర్ కోరారు. మంగళవారం స్థానిక శ్రీవాణి డిగ్రీ కళాశాలలో గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎస్సై శ్రావణ్‌కుమార్ ఆధ్వ ర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీఐ కృష్ణమూర్తి, డాక్టర్ సింధూజ, రేకులపల్లి సుష్మ, ప్రిన్సిపాల్ కమలాకర్, బాలసాని శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

పెద్దపల్లి రూరల్, అక్టోబర్ 22: రోడ్డు భద్రతా నియమాలు పాటించి, ప్రమాదాలను నివారించాలని ట్రాఫిక్ ఏసీపీ నర్సిం హులు కోరారు. అమర వీరుల వారోత్సవాలను పురస్కరించు కుని పెద్దబొంకూర్ మదర్ థెరిసా ఇంజినీరింగ్ కళాశాలలో విద్యా ర్థులకు రవాణా నిబంధనలు, చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ అనిల్‌కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ టీ శ్రీనివాస్, అకౌంట్స్ ఆఫీసర్ పవన్‌కుమార్ పాల్గొన్నారు.

పేద విద్యార్థికి సాయం

సుల్తానాబాద్, అక్టోబర్ 22 : తల్లిదండ్రులను కోల్పోయి అనా థగా మారిన సరస్వతీ పుత్రికకు సుల్తానాబాద్ రైస్ మిల్ గుమా స్తాలు సాయం అందించి తమ ఔదార్యం చాటుకున్నారు. తమ వంతుగా రూ. 23 వేలు అందించి అండగా నిలిచారు. పూసాల గ్రామానికి చెందిన వెంగల హర్షిత తల్లిదండ్రులను కోల్పోయి అనాథగా మిగిలింది. అదుకునే వారులేకపోవడంతో పాటు ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువుమానేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. విషయం తెలుసుకున్న రైస్ మిల్ గుమాస్తాలు స్పందించి సాయం అందించారు. చేస్తున్న పని చిన్నదే అయినా వారు స్పందించిన తీరుపై హర్షం వ్యక్తమవుతున్నది. దాతలు చదువుల తల్లికి అండగా నిలవాలని పలువురు కోరారు.

నేడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ప్రారంభం

జ్యోతినగర్(రామగుండం), అక్టోబర్ 22:రామగుండంలోని పాత ఎంపీడీవో కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ బుధవారం ప్రారంభిం చనున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని రామగుండంకు తరలించేందుకు సరైన భవనం అందుబాటులో లేకపోవడంతో సేవలు పెద్దపల్లిలోనే కొనసాగాయి. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సేవలు అందుబాటు లోకి రావడంతో ఉమ్మడి రామగుండం మండలంలోని అంత ర్గాం, పాలకుర్తి మండలాలోని రిజిస్ట్రేన్లు ఇక్కడ జరుగనున్నాయి.

విద్యుత్ అధికారుల సమావేశం

మంథని, అక్టోబర్ 22: స్థానిక ఎస్ఎల్‌బీ ఫంక్షన్ హాల్‌లో మంథని, గోదావరిఖని సబ్ డివిజన్ల విద్యుత్ శాఖ అధికారులతో ఆ శాఖ ఉన్నతాధికారులు మంగళవారం సమావేశమయ్యారు. విద్యుత్ శాఖ ఎస్ఈ సుదర్శనం, టెక్నికల్ డీఈ రవి, మంథని డీఈ ప్రభాకర్, ఎస్ఏవో శ్రీనివాస్, ఏవో లక్ష్మి విద్యుత్ శాఖ ఏడీఈలు, ఏఈలు, సిబ్బందితో నిరంతర విద్యుత్ సరఫరా, సేఫ్టీ ప్రికాషన్స్‌పై సమీక్షించారు.

దేశీదారు పట్టివేత

జ్యోతినగర్(రామగుండం), అక్టోబర్ 22: దేశీదారు(నాటు సార) అక్రమంగా రవాణా చేస్తుండగా రామగుండం రైల్వేస్టేష న్‌లో టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మహారాష్ట్రలోని గడ్చిరోలి, సిరి వంచ మండలం వడ్డం గ్రామానికి చెందిన ఎర్కిచేతల రాజమల్లు రైల్వేస్టేషన్‌లో అనుమానాస్పదంగా కనిపించారు. అతడి బ్యాగ్‌ను తనిఖీ చేయగా 200 దేశీదారు క్వార్టర్ బాటిళ్లు లభ్యమైనట్లు తెలి పారు. కేసు విచారణ నిమిత్తం నిందితుడిని రామగుండం పోలీ స్టేషన్‌లో అప్పగించారు.

అధికారుల తనిఖీలు

కోల్‌సిటీ, అక్టోబర్ 22: అదనపు కలెక్టర్, రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ఆదేశాల మేరకు అధికారులు నిషేధిత ప్లాస్టిక్ నిల్వలపై మంగళవారం తనిఖీలు నిర్వహించారు. నిర్వా హకులకు జరిమానా విధించారు. అడ్డగుంటపల్లిలోని లక్ష్మీ కిరా ణా దుకాణం నిర్వాహకునికి రూ.20వేల జరిమానా విధించారు. పండ్ల వ్యర్థాలు, ప్లాస్టిక్ వ్యర్థాలను దహనం చేస్తున్న పండ్ల వ్యాపారికి రూ.15వేలు, మరొకరికి రూ.5వేల జరిమానా విధించారు. ఇక్కడ నగరపాలక సంస్థ సెక్రటరీ రాజు, హెల్త్ అసిస్టెంట్ కిరణ్, ఎన్విరాన్మెంట్ ఇంజినీర్ మధుకర్ ఉన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

ముత్తారం, అక్టోబర్ 22: పోతారంలో రామగుండం టాస్క్ ఫోర్స్ అధికారులు తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలో భాగంగా గ్రామంలో అక్రమంగా ఓ ఇంట్లో నిల్వ ఉంచిన సుమారు 6 క్వింటాళ్ల బియ్యాన్ని పట్టుకున్నట్లు సమాచారం. దీనిపై ముత్తారం ఎస్ఐని ఫోన్‌లో వివరణ కోరగా తనకు ఇంకా సమాచారం తెలువది తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ గా బాధ్యతలు స్వీకరణ.

ముత్తారం, అక్టోబర్ 22: ఆర్ డబ్ల్యూఎస్ ఏఈగా కీర్తన మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ముత్తారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సురేశ్ నుంచి బాధ్య తల పత్రాన్ని తీసుకున్నారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది నూతన ఏఈకి స్వాగతం పలికారు. కాగా ఇక్కడ విధులు నిర్వహించిన ప్రణవ్ ధర్మారం మండలానికి బదిలీపై వెళ్లారు. ఇక్కడ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జీడీకే 1,3 ఇంక్లైన్ల సందర్శన

గోదావరిఖని, అక్టోబర్ 22: ఆర్జీ–1 పరిధిలోని జీడీకే 1,3 ఇం క్లైన్ గనులను బుధవారం కొత్తగూడెం కార్పొరేట్ కోల్ కంట్రోల్ ఆర్గనైజర్స్(ఓఎస్డీ), సీసీవో సుబ్రహ్మణ్యం, సతీశ్ గబియ్‌లు గనిలోకి వెళ్లి పనిస్థలాలను పరిశీలించారు. అనంతరం వారిని ఆర్జీ–1 కార్యాలయంలో జీఎం లలిత్‌కుమార్ సన్మానించారు. ఏరియా ఇంజినీర్ డీవీ రావు, ఎస్ఓటూ జీఎం రామ్మోహన్, ఏజెంట్ రమేశ్, ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనేయప్రసాద్, మేనేజర్ రమే